W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
11-11-2025
భద్రాద్రి కొత్తగూడెం



04

# మెగా జాబ్ మేళా

పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచనతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మణుగూరులో మెగా జాబ్ మేళా నిర్వహించబడుతోంది. ఈ మేళా ద్వారా వివిధ రంగాలకు చెందిన మల్టీనేషనల్ కంపెనీలు  పాల్గొని వేలాది ఉద్యోగావకాశాలను అందుబాటులోకి తీసు కువస్తున్నాయి.

## సోషల్ మీడియా ప్రమాదం.. యువతకు ఒక హెచ్చరిక

ఈ కేసు దేశ యువతకు ఒక గట్టి హెచ్చరికగా నిలుస్తోంది. సోషల్ మీడియా ఎంత ప్రమాదకరమైందో డాక్టర్ సయీద్ ఉదంతం నిరూపించింది. సయీద్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారానే ఉగ్రవాద సంస్థ ప్రభావంలోకి వెళ్లాడు. మన యువత ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. తెలియని ఖాతాలు, విదేశీ వ్యక్తులు, "ధర్మ సేవ" "జిహాద్ కోసం సహాయం" పేరుతో వచ్చే సందేశాలు..ఇవన్నీ రాడికలైజేషన్‌కు (తీవ్రవాద భావజాలానికి) తొలి మెట్టు కావొచ్చు. ఖమ్మం జిల్లా పోలీస్ అధికారి ఆధ్వర్యంలో సైబర్ సర్వెలెన్స్, ఇంటెలిజెన్స్ సేకరణ బృందాలను బలోపేతం చేశారు. అంతేకాక, కాలేజీల్లో విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు.




07

# ఢిల్లీ పేలుళ్లు.. ఖమ్మంలో వణికు

ఖమ్మం టు గుజరాత్..!

ఉగ్ర ఆనవాళ్ళపై కలవరం



ఖమ్మం బ్యూరో, మహా

ఢిల్లీ దాడుల వార్త.. ఖమ్మం జిల్లాను కూడా షేక్ చేసింది. ఇటీవల కాలంలో ఖమ్మంలో పోలీసులకు చిక్కిన అనుమానితులు, దేశవ్యాప్తంగా కార్యకలాపాలు ప్రజలను ఆందోళనకు గురిచేస్తెన్నాయి.  గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) ఇటీవల పట్టుకున్న ముగ్గురు ఉగ్రవాద అనుమానితుల కేసు దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ కుట్రలో ప్రధాన నిందితుడైన వైద్యుడు ఖమ్మం జిల్లా నేపథ్యం కలవాడని తేలడంతో తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఖమ్మం ప్రజల్లో ఆందోళన మొదలైంది. 'రైసిన్' అనే అత్యంత ప్రమాదకరమైన విషం తయారు చేయాలని చూడడం, విదేశీ ఉగ్రసంస్థలతో సంబంధాలు పెట్టుకోవడం, సోషల్ మీడియా ద్వారా రాడికలైజ్ కావడం ఇవన్నీ కలిపి, మన భద్రతా వ్యవస్థకు కొత్త సవాళ్లను విసురుతున్నాయి.



## కారేపల్లి అటవీ రేంజ్‌లో భారీ అక్రమాలు

- అడవులను మింగేశారు... ఇక ఊళ్ళల్లో ఉండే చెట్ల మీద పడ్డారు
- ఏజెన్సీ కలప కు కారేపల్లి నుంచి అక్రమ పర్మిట్లు
- చీమలపాడు అడవుల్లో విద్యుత్ ఉచ్చులతో అడవి జంతువుల వేట
- కాపాడాల్సిన ఫారెస్ట్ సిబ్బందే అక్రమాలకు సహకరిస్తున్నారు

06



03

## కస్తూరిబా విద్యాలయాన్ని కలెక్టర్ సందర్శన

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఆకస్మికంగా  సందర్శిచారు. పదవ తరగతి విద్యార్థుల ప్రతిభ పాఠావాలను పరీక్షించిన కలెక్టర్ విద్యార్థుల చురుకుతనాన్ని చూసి ప్రశంసించారు.



04

## వీధి కుక్కల దాడిలో 18 గొర్రెలు మృతి

వీధి కుక్కల దాడులు రోజు రోజు కు పెరుగుతున్నాయి. గొర్రెల దొడ్డి గోడ దూకి గొర్రెల మందపై దాడి చేసి విచక్షణ రహితంగా దాడి చేయటంతో గొర్రెలు మృతి చెందాయి. బాధిత రైతు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నా యి. నేలకొండపల్లి మండల కేంద్రంకు చెందిన మేట్టేల వెంకన్న అనే గొర్రెల కాపరికి చెందిన దొడ్డిపై సోమవారం తెల్లవారు జామున వీధి కుక్కలు దాడి చేశాయి.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ అనుదీప్ దురిశెట్టి.. ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం,మహా:** ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎర్రుపాలెం మండలం రేమిడిచెర్ల గ్రామానికి చెందిన గరికపాటి సరోజిని, తనకు రెండో లిస్టులో ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌజింగ్ కి రాస్తూ తగుచర్యలు చేపట్టాలని అన్నారు. స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి కొండి రేఖ, తాను ఇంటర్ చదివి, కంప్యూటర్ కోర్సు చేసినట్లు, అవుట్ సోర్సింగ్ లో ఏదేని ఉద్యోగం ఇప్పించగలందులకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం డిఆర్డీవో, పిడి మెప్మా, జిల్లా ఉపాధి అధికారులకు తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామం సర్వే నెం. 396లో స్మశాన వాటిక స్థల పరిష్కారం కోరుతూ కుల వివక్ష పోరాట సంఘం, ఖమ్మం జిల్లా కమిటీ దరఖాస్తు చేసుకోగా ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ కి రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఏన్కూరు మండలం, ఏన్కూరు గ్రామానికి చెందిన నున్నా సావిత్రి, తన భర్త నున్నా వెంకయ్య పేర ఉన్నటువంటి వ్యవసాయ భూమిని తనకు తెలియకుండా ఇతరుల పేర పట్టా చేశారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు భూమి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసీల్దార్ కు రాస్తూ నిబంధన ప్రకారం తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మధిర మండలం నాగవరప్పాడు కు చెందిన వాడకుప్పలా నాగార్జున రావు, తన పొలం సర్వే పూర్తి చేసి, సరిహద్దులను గుర్తించారని, గట్టురాళ్లను వేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మధిర తహసీల్దార్ కు రాస్తూ తగుచర్యకు కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన అమరనేని అప్పయ్య, తన కుమారుల నుండి మనోవర్తి కోరుతూ దరఖాస్తు చేయగా, జిల్లా సంక్షేమ అధికారికి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**ఖమ్మం,మహా:** ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, దినపత్రికలలో ప్రచురితమవుతున్న వ్యతిరేక వార్తలకు సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలన్నారు. 83 వ్యతిరేక వార్తలకు వివిధ శాఖల నుండి తీసుకున్న చర్యల నివేదికలు రావాల్సి ఉందని, వారాంతంలోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కి సంబంధించి వివిధ శాఖలకు సంబంధించి, ప్రజల నుండి 201 దరఖాస్తులకు పరిష్కారం పెండింగ్ లో ఉన్నాయని, యుద్ధప్రాతిపదికన వచ్చే శనివారం లోగా దరఖాస్తుల పరిష్కారం చేయాలని కలెక్టర్ అన్నారు.

## పత్తి విక్రయానికి నమోదు చేసుకోవాలి

**ఖమ్మం,మహా:** కౌలు రైతులు మద్దతు ధరకు సిసిఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించుకోవడానికి అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం తెలిపారు. దళారుల బెడద లేకుండా సాగుచేసిన పత్తిని కౌలు రైతులు మద్దతు ధరకు విక్రయానికి చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ అన్నారు. సిసిఐ కేంద్రాల్లో పత్తి విక్రయానికి కౌలు రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద వివరాలు నమోదు చేసుకొని, అనంతరం సిసిఐ కేంద్రాల్లో విక్రయించుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.





## ఘనంగా అమరవాది జన్మదిన వేడుకలు

**జూలూరుపాడు, మహా:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలను, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడు పెండ్యాల విజయభాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. దత్తనగర్ లని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, బర్త్ డే కేక్ ను కట్ చేసి స్వీట్స్ పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా నాయకురాలు తొండెపు నాగమణి, జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు కంచర్ల రామారావు, తొండెపు సుబ్బారావు, కొదుమూరి రమేష్, పెండ్యాల రామ నరసింహారావు, పెరుమాళ్ల వాసు, చిట్లూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారాలపై అవగాహన



**టేకులపల్లి - మహా:** మండలంలోని 12 ఆరోగ్య ఉప కేంద్రాలలో డాక్టర్ కందుల దినేష్ ఆదేశానుసారం గర్భిణీ స్త్రీలకు సంబంధిత సేవలు రక్తహీనత బిపి షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి పోషకాహార తీసుకోవడం వల్ల తల్లి బిడ్డలకు సురక్షితంగా ఉంటారని అవగాహన కల్పించారు గర్భిణీలు ఇంటి ఆవరణలో వ్యాయామ నియమాలు పాటించి ప్రభుత్వ ఆసుపత్రులలో సురక్షితంగా ప్రసవాలు కావాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో హెల్త్ నర్స్ చంద్రకళ ఆరోగ్య విస్తరణ అధికారి దేవ సూపర్వైజర్లు విజయ కౌశల్య నాగు బండి వెంకటేశ్వర్లు శ్రీనివాస్ ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## గంజాయి మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ

**టేకులపల్లి - మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమం టేకులపల్లి పోలీస్ స్టేషన్ నుండి బోడు సెంటర్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు దీనికి ముందు తొమ్మిదో మైలు తండా గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్.చంద్రభాను మాట్లాడుతూ... సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుద్దని సూచించారు బ్యాంక్ ఖాతాలు ఏటీఎం పిన్ నెంబర్లు ఓటిపి వివరాలు చెప్పొద్దన్నారు ఆశ చూపిస్తే ఆకర్షితులై చెప్పొద్దన్నారు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కి 1930 కు కాల్ చేయాలని సూచించారు గంజాయి సేవించే యువత టెన్త్ ఇంటర్ చదివే పిల్లలేనని వారి వివరాలు తెలియజేస్తే కోపంగా ఉంచబడుతుందని వారిని అడిషనల్ సెంటర్ తరలించి వారిలో మార్పు వచ్చే విధంగా ప్రయత్నిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్ ఇల్లందు ఎస్ఐ సూర్య విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు



# కస్తూరిబా విద్యాలయాన్ని కలెక్టర్ సందర్శన

**జూలూరుపాడు, మహా:** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి విద్యార్థుల ప్రతిభ పాఠావాలను పరీక్షించిన కలెక్టర్ విద్యార్థుల చురుకుతనాన్ని చూసి ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన కొన్ని పరికరాలు పనిచేయడం లేదని, ఆట స్థలంలో కొన్ని పరికరాలు అవసరం ఉన్నట్లు విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఆ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. అదేవిధంగా పాఠశాల ఆవరణం చుట్టూ పచ్చని చెట్లు నాటాలని, అందుకు గ్రామపంచాయతీ, రెవిన్యూ, మండల అభివృద్ధి అధికారులు పూర్తిగా సహకరించాలని ఆదేశించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడపిల్లలు బాగా చదువుకోవాలని, కనీసం డిగ్రీ పూర్తయ్యే వరకు పెళ్లి ఆలోచనే చెయ్యకూడదని తన అభిప్రాయాన్ని తెలిపారు. డిగ్రీ పూర్తయిన ఆడపిల్లలు తమ కుటుంబాలను బాగా చూసుకునే అవకాశం ఉందని అన్నారు. ఆడపిల్లలను చక్కగా చదివిస్తున్న తల్లిదండ్రులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వీధి దీపాల ఏర్పాటుకు అంచనా తయారు చేసి తమకు అందించాలని స్థానిక



అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ అజయ్, ఎంపీఓ



తులసీరామ్, సూపరింటెండెంట్ రవి, పాఠశాల ఎస్ఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వం రైతు సంక్షేమం లో భాగంగా మద్దతు ధరకు ధాన్యం ఒకజొన్న కొనుగోలు సెంటర్లను ప్రారంభించిందని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని దళారులు మధ్యవర్తులు కుమ్మక్కై అడ్డగోలుగా తక్కువ ధరలకు కొంటున్నారని మళ్లీ ప్రభుత్వానికి అమ్మి వారు లాభపడుతున్నారని దీనిని రైతులకు గమనించి గ్రామాలలో వ్యవసాయ శాఖ తద్వారా అమ్మి మద్దతు ధర పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కోరం సురేందర్. పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు ఎంపీడీవో మల్లేశ్వరి ఏవో అన్నపూర్ణ ఆత్మ కమిటీ చైర్మన్ మంగిలాల్ నాయక్ సొసైటీ సీఈఓ ప్రేమచారి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు గణేష్ సంజయ్ సర్దార్ పోషాలు రెడ్యానాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు





## నకిలీ విత్తనం రైతుకు తీరని నష్టం

**జూలూరుపాడు, మహా:** ఒకపక్క ఎడతెరిపి లేని వానల వలన పంటలన్నీ పూర్తిగా దెబ్బతిని రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోతుంటే మరోపక్క నకిలీ విత్తనం రైతుకు తీరని నష్టాన్ని మిగిల్చుతోంది. ఆ నకిలీ విత్తనాలకు బలైన ఓ రైతు తను సాగు చేస్తున్న నాలుగు ఎకరాల మిర్చి పంటను ట్రాక్టర్ తో తొలగిస్తున్న ఘటన సోమవారం వెలుగు చూసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల పరిధిలోని గంగారం తండా గ్రామానికి చెందిన రమేష్ అనే రైతు జూలూరుపాడు లోని ఓ విత్తనాల దుకాణం వద్ద సుమారు నాలుగు ఎకరాలకు సరిపడా మిర్చి విత్తనాలు కొనుగోలు చేసి, పంట సాగు చేస్తున్నాడు. మిర్చి పంటకు యధావిధిగా ఎరువులు, పురుగు మందులు ఎన్ని ఏసిన ఎదుగుదలగానీ, పూత, పిందే రాకపోవడంతో, చూసి, చూసి విసుగు చెంది తను నాటిన నాలుగు ఎకరాల మిర్చి తోటను సోమవారం ట్రాక్టర్ తో పూర్తిగా తొలగించాడు. ఈ సందర్భంగా రైతు రమేష్



మాట్లాడుతూ పంటకు ఇప్పటివరకు సుమారుగా ఆరు లక్షల వరకు పెట్టుబడి పెట్టినట్లు తెలిపాడు. రైతులు ఈ విధంగా నష్టపోవడానికి ప్రధాన కారణం వ్యవసాయ అధికారులేనని ఆగ్రహం వ్యక్తం చేశాడు. మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసిడ్స్ షాపులలో సక్రమంగా తనిఖీలు చేసి, నకిలీ విత్తనాలను కట్టడి చేస్తే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు, అధికార పార్టీ నాయకులు స్పందించి తగు న్యాయం చేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరాడు.

## కొనుగోలు కేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, మహా:** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘం చైర్మన్ తన్నీరు సత్యనారాయణ సూచించారు. మండలం లోని నాచేపల్లి లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ను అందించేందుకు కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు తొందరపడి దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర ను పొందాలని సూచించారు. తేమ 17 శాతం ఉండే విధంగా అరబెట్టుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రం సిబ్బందికి రైతులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సొసైటీ ఉపాధ్యాక్షుడు రేగళ్ల రవి, డైరెక్టర్లు వెంకటరామారావు, నల్లాని మల్లికార్జున్ రావు, శివరాజు, దండా సత్యనారాయణ, జగన్నాధం, సీఈవో, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళా

## నిరుద్యోగ యువతకు బంగారు అవకాశం..

### ఎమ్మెల్యే పాయం సూచనలతో.. సింగరేణి ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు..

మణుగూరు, మహా : పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచనతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మణుగూరులో మెగా జాబ్ మేళా నిర్వహించబడుతోంది. ఈ మేళా ద్వారా వివిధ రంగాలకు చెందిన మల్టీనేషనల్ కంపెనీలు పాల్గొని వేలాది ఉద్యోగావకాశాలను అందుబాటులోకి తీసు కువస్తున్నాయి. ఇందులో భాగంగా భద్రాద్రి స్టేడియం, పివి కాలనీ మణుగూ రులో నవంబర్ 19 ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ మేళా జరగనుంది. ఈ కార్యక్రమాన్ని సింగరేణి మణుగూరు ఏరియా అధికారులు పర్యవేక్షిస్తున్నారు.



**మేళా ముఖ్యాంశాలు**

- సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మణుగూరు ఏరియాలో మెగా జాబ్ మేళా
- వందకు పైగా కంపెనీలు, నాలుగు వేలకుపైగా ఉద్యోగావకాశాలు.
- పదవ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అర్హత కలిగిన వారికి అవకాశం
- ఉచిత ట్రైనింగ్, ప్లేస్మెంట్ సదుపాయాలు
- వేదిక : భద్రాద్రి స్టేడియం, పివి కాలనీ, మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
- తేదీ: నవంబర్ 19 (బుధవారం), ఉదయం 8:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు
- ఇంత పెద్ద స్థాయిలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ జాబ్ మేళా, మణుగూరు ప్రాంత యువతకు ఆశాజ్యోతి రేకెత్తిస్తోంది

#### నిరుద్యోగ యువతకు ఆశాకిరణం: ఎమ్మెల్యే పాయం

మణుగూరు, పినపాక పరిధిలోని నిరుద్యోగ యువతకు తగిన అవకాశాలు కల్పించడం మా ప్రధాన లక్ష్యం. ఈ మెగా జాబ్ మేళా ద్వారా ప్రతి అర్హత కలిగిన అభ్యర్థికి సరైన వేదిక లభిస్తుంది. ట్రాన్స్‌జెండర్లు, చెవిటి, మూగ, దివ్యాంగులు సహా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నాం.. అని ఎమ్మెల్యే పాయం తెలిపారు. సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా యువత భవిష్యత్తును బలోపేతం చేసేందుకు ముందుకొచ్చిన తీరు ప్రశంసనీయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేకంగా కొనియాడారు.

#### టాలెంట్ థింక్ సంస్థ సమన్వయంతో..

మెగా జాబ్ మేళా నిర్వహణలో టాలెంట్ థింక్ సంస్థ కన్సల్టెన్సీగా వ్యవహరిస్తోంది. మేళా సందర్భంగా సంస్థ ప్రతినిధి పి అరవింద్ మాట్లాడుతూ.. జిల్లాలో నిరుద్యోగ యువతకు సులభంగా ఉపాధి అవకాశాలు లభించేందుకు సింగరేణి సంస్థ ప్రత్యేకంగా ముందుకొచ్చిందని, ఈ మేళా ద్వారా అనేకమంది యువత భవిష్యత్తు కొత్త దిశలో అడుగులు వేస్తుందని అన్నారు. అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు 9640208140, 9032828140లో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

#### అన్ని సన్నాహాలు పూర్తయ్యాయి: ఏరియా జిఎం దుర్గం రామచందర్



సింగరేణి పాలరీస్ మణుగూరు ఏరియాలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఏరియా జిఎం దుర్గం రామచందర్ అన్నారు. ఈ మేళాలో దేశంలోని ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని, సుమారు వందకు పైగా కంపెనీలు, నాలుగు వేలకుపైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పదవ తరగతి నుండి ఇంజినీరింగ్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అన్ని విద్యార్హతల వారికి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. అభ్యర్థులు అవసరమైన నైపుణ్యాల కోసం ఉచిత శిక్షణ పొందవచ్చని, ఎటువంటి ఫీజులు వసూలు చేయబోవడం లేదన్నారు. ఎంపికైన వారికి కొన్నీ కంపెనీలు భోజనం, వసతి సదుపా యాలు కూడా కల్పిస్తాయని తెలిపారు.

# వీధి కుక్కల దాడిలో 18 గొర్రెలు మృతి

- దొడ్డి గోడ దూకి... విచకణరహితంగా దాడి
- గొర్రెల కాపరికి రూ.1.20 లక్షలు నష్టం

నేలకొండపల్లి,మహా:వీధి కుక్కల దాడులు రోజు రోజు కు పెరుగుతున్నాయి. గొర్రెల దొడ్డి గోడ దూకి గొర్రెల మంద పై దాడి చేసి విచక్షణరహితంగా దాడి . చేయటంతో గొర్రెలు మృతి చెందాయి. బాధిత రైతు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన మేట్టేల వెంకన్న అనే గొర్రెల కాపరి కి చెందిన దొడ్డి పై సోమవారం తెల్లవారు జామున వీధి కుక్కలు దాడి చేశాయి. గొర్రెల దొడ్డిలోకి దూకి గొర్రెల మంద పై మూకుమ్మడి దాడి చేశాయి. ఈ దాడిలో 18 గొర్రెలు మృతి చెందాయి. అప్పటికే అలజడి కావటంతో దొడ్డి వద్ద కు కాపరులు ్న రావటంతో వీధి కుక్కల గుంపు అక్కడి నుంచి పరారైయ్యాయి. లేకుంటే మరింత నష్టం జరిగేదని బాధితులు వాపోయారు. ప్రస్తుతం దాదాపు రూ. 1.20 లక్షల వరకు బాధిత రైతు కు నష్టం జరిగింది. మండల కేంద్రంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న వీధి కుక్కల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల బోదులబండ లో కూడ గొర్రెల కాపరి దొడ్డిలో మంద పై దాడి చేయటంతో గొర్రెలు మృతి చెందాయి. గొర్రెల కాపరులకు తీరని నష్టం జరుగుతుందని తగిన చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరారు. బాధిత రైతు ను పలువురు పరామర్శించి బాధిత గొర్రెల కాపరిని ప్రభుత్వం ఆదుకోవాలని... అదే విధంగా వీధి కుక్కల నివారణ కు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.



# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాములకు భిక్ష..



మణుగూరు, మహా: ఆధ్యాత్మికత, సేవ, భక్తి అన్ని కలపే ఒకే వేదికపై మేళవించిన కార్యక్రమం సోమవారం మణుగూరులో నిర్వహించబడింది. కోల్ ట్రాన్స్ పోర్ట్ ఆధ్వర్యంలో కార్తీకమాస దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు భిక్ష (అన్నదానం) కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. సమితిసింగారం గ్రామపంచాయితీ పరిధిలోని శ్రీ కోదండ రామాలయం పీఠంలో గురుస్వాములు పాటి వెంకటేశ్వర్లు, కొంగరా ఏడుకొండలు ఆధ్వర్యంలో సుమారు 200 మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. దీక్షలో ఉన్న స్వాములకు కోల్ ట్రాన్స్ పోర్ట్ నిర్వాహకులు కొండా మురళీకృష్ణ–మాధురి లత దంపతులు, వికెఎమ్ ప్రసాద్–స్రవంతి (అన్నంనేని ప్రసాద్) దంపతులు, అన్నంనేని రాజేశ్వరరావు–సరోజిని దంపతులు, పిండిగ రఘు వరన్–ప్రేమలత దంపతులు భక్తి పూర్వకంగా అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. మాలలు ధరించిన అయ్యప్ప స్వాములకు భిక్ష ఇవ్వడం మనకు లభించిన దివ్యావకాశమని, ప్రతి యేటా కార్తీకమాసంలో కోల్ ట్రాన్స్ పోర్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఈ సేవను సంప్రదాయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ.. అయ్యప్ప దీక్ష అనేది కేవలం ఆచారం కాదు, అది ఆత్మశుద్ధికి, మనసు నియంత్రణకు దారితీసే ఆధ్యాత్మిక మార్గమన్నారు. 41 రోజుల మండల కాలం నియమ నిష్ఠలతో గడిపిన భక్తుడు, దీక్ష అనంతరం కూడా సన్మార్గంలో నడవాలనే స్ఫూర్తిని పొందుతాడని తెలిపారు. కార్యక్రమంలో గురు స్వాములు యాకయ్య, తనుగుల శ్రీను, లాలూ, కళ్యాణ్ బాబు, కనకదుర్గా భవాని పీఠం స్వాములు పాల్గొన్నారు. భక్తుల నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగగా, స్వామియే శరణం అయ్యప్ప అంటూ చేసిన శరణు ఘోషతో ప్రాంగణమంతా ఆధ్యాత్మికత శోభ సంతరించుకుంది.

# ముస్లింల సంక్షేమానికి నిరంతర కృషి చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం, మహా: తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ ను సోమవారం ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మహమ్మద్ రియాజ్, ఎస్.ా s చాంద్ పాషా, బీసీ నాయకులు రాజ్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అజా రుద్దీన్‌కు మైనారిటీ వెల్ఫేర్, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు ఇచ్చినందుకు వారు సీఎం రేవంత్ రెడ్డికి, ఇతర మం త్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మహమ్మద్ రియాజ్ మాట్లాడు తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మైనార్టీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రతి మైనార్టీ వ్యక్తికి అందే



విధంగా చూడాలని పేర్కొన్నారు. అనేకమంది మైనార్టీలు వెనుక బడి ఉన్నారని వారికి ఆర్థిక తోడ్పాటును అందించాలని వివరించారు.

# ముస్లింల సంక్షేమానికి నిరంతర కృషి చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ ను సోమవారం ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మహమ్మద్ రియాజ్, ఎస్.కె చాంద్ పాషా, బీసీ నాయకులు రాజ్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అజారుద్దీన్ కు మైనారిటీ వెల్ఫేర్, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖలు ఇచ్చినందుకు వారు సీఎం రేవంత్ రెడ్డికి, ఇతర మంత్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ రియాజ్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మైనార్టీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రతి మైనార్టీ వ్యక్తికి అందే విధంగా చూడాలని పేర్కొన్నారు. అనేకమంది మైనార్టీలు వెనుకబడి ఉన్నారని వారికి ఆర్థిక తోడ్పాటును అందించాలని వివరించారు. ముస్లింల సంక్షేమానికి కావలసిన నిధులను వసతులను కల్పించాలని మంత్రి అజారుద్దీన్ కు మహమ్మద్ రియాజ్ విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం వర్గానికి అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు.

# నేషనల్ లెవెల్ వాలీబాల్ క్రీడకు ఎంపికైన తల్లాడ క్రీడాకారుడు అక్షయ్..



**తల్లాడ, మహా :** అండర్ 19 జూనియర్ నేషనల్ వాలీబాల్ కు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సంగసాని అక్షయ్ కుమార్ అర్హత సాధించాడు.ఆ మేరకు తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి ఉత్తర్వులు అందాయి. ఈనెల 11 నుండి15 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరుగుచున్న నేషనల్ వైడ్ అండర్ 19 వాలీబాల్ టోర్నమెంట్స్ అండ్ సెలక్షన్స్ లో పాల్గొనడానికి అర్హత సాధించాడు. ఈ సందర్భంగా అక్షయను వాలీబాల్ తల్లాడ క్లబ్ అధ్యక్షులు ధారావత్ కృష్ణ, మాజీ మండల కో ఆప్షన్ షేక్ ఈసూబ్, సీనియర్ క్రీడాకారుడు మొక్కా సైదులు శాలువాలతో సన్మానించారు. 2023లో జరిగిన సబ్ జూనియర్స్ వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కూడా తెలంగాణ టీం తరపున ఆడడం జరిగింది.వరుసగా (సబ్ జూనియర్స్ కు, జూనియర్స్ కు)రెండవసారి అర్హత సాధించడంపై కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వాలీబాల్ వ్యవస్థాపక అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు జివిఆర్, వాలీబాల్ క్రీడాభిమాని షేక్ యూసుఫ్,వాలీబాల్ సీనియర్ క్రీడాకారుడు ముక్క సైదులు,సరికొండ కస్తూరి రాజు,శ్రీకాంత్ ఉపేందర్ సంపత్,కృష్ణ,( బాహుబలి,)రోబో, తంబి,ఉపేందర్, నాగ, మోషే, మనోజ్, కృష్ణ, సూరీ, యాసిన్, సత్తి చక్రి అరుణ్దితరులు అక్షయ్ కుమార్ ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొనుగోలు కేంద్రాల్లో నియమన నిబంధన మేరకే కొనుగోలు చేయాలి




**తల్లాడ.మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన కేంద్రాలలో నియమ నిబంధనలు నాణ్యత ప్రమాణాల ప్రకారం వరి ధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి సత్సంబంధాల తో కేంద్రాలను నడపాలని స్థానిక తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి ఐకెపి మహిళల కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో అన్నారు సోమవారం ఐకెపి కార్యాలయంలో జరిగిన ముందస్తు ప్రణాళిక సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఐకెపి కొనుగోలు కేంద్రాల వారు సెంటర్ నిర్వహణలో భాగంగా బస్తాలను నేరుగా రైతులకు ఇవ్వకుండా ఏఈఓ తో తేమ శాతం పరిశీలించిన తర్వాత అంచనా బ్యాగులు నిర్ధారించిన తర్వాత మాత్రమే ఆ రైతుకు తూకాలు వేసి హమాలీలకు అందజేయాలని తెలియజేశారు అలా కాకుండా ముందస్తుగా రైతులకు బస్తాలను జారీ చేయడం ద్వారా కొంతమంది రైతులు తేమ రాకుండా గన్ని బ్యాగులు నింపుకుంటారని తద్వారా కాటాలు ఇబ్బంది పడవలసి వస్తుందని అన్నారు ఏ ఈ ఓ కూడా వారి గ్రామాలలో నిత్యం అందుబాటులో ఉండి రైతులకు తేమశాతం సరిగా చూసి కొనుగోలు కేంద్రాల వద్దకు పంపే విధంగా చేయాలన్నారు.

## అశ్వారావుపేట సహకార సంఘం అవినీతి వెనుక

# రాజకీయ నీడ

- డైరెక్టర్ పార్థసారథి ఘాటైన వ్యాఖ్యలు
- 68 నుండి 70 లక్షల వరకు అవకతవకలు జరిగే అవకాశం ఉందని డైరెక్టర్ ఆరోపణ
- సీఈఓ ను మాత్రమే సస్పెన్షన్ చేయటం వెనుక రాజకీయ హస్తం ఉందని వ్యాఖ్య
- అధ్యక్షుడు, పాలక మండలి బాధ్యత లేకుండా వ్యవహరించారని తీవ్ర విమర్శలు



**అశ్వారావుపేట, మహా:** అశ్వారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి.ఎ.సి.ఎస్)లో అవినీతి మబ్బులు కమ్ముకుంటున్న నేపథ్యంలో రైతు వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మహా పత్రికలో ప్రచురితమైన అవినీతి కథనంపై సంఘం డైరెక్టర్ బత్తిన పార్థసారథి స్పందించారు. సంఘంలో జరిగిన అవకతవకలను ప్రజల ముందుకు తీసుకువచ్చినందుకు పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

### 68-70 లక్షల వరకు అవకతవకలు జరిగి ఉండొచ్చని అభిప్రాయం

పార్థసారథి మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన అసలు బాగోతం బయటపడుతుందని, ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన 4.55 లక్షల దుర్వినియోగం కంటే 68 నుండి 70 లక్షల వరకు అవకతవకలు జరిగి ఉండొచ్చని తన అనుమానం వ్యక్తం చేశారు.

### మాజీ సీఈఓ ఒక్కరిని సస్పెండ్ చేయడం అన్యాయం

సీఈఓ మానేపల్లి విజయబాబును మాత్రమే సస్పెండ్ చేసి అధ్యక్షుడు, పాలక మండలిపై చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రతి లావాదేవీకి అధ్యక్షుడి సంతకం తప్పనిసరి. ఆయన సహకారం లేకుండా ఈ స్కామ్ జరిగే అవకాశం లేదు అని స్పష్టం చేశారు.

### రాజకీయ హస్తం ఉన్నట్టు ఆరోపణ

ఈ వ్యవహారంలో ఒక ప్రముఖ రాజకీయ నాయకుడి హస్తం ఉన్నట్టు పార్థసారథి సంచలన వ్యాఖ్య చేశారు. విజయబాబును వెనకుండి నడిపిస్తూ వాళ్లను కాపాడుతున్న వారు రాజకీయంగా ప్రభావం చూపుతున్నారు అని ఆరోపించారు.

### కొత్త సీఈఓ నియామకం పట్ల అనుమానాలు

సస్పెండ్ చేసిన విజయబాబు కింద పనిచేసిన వ్యక్తినే ఇప్పుడు సీఈఓగా నియమించడం మరిన్ని అనుమానాలకు తావిస్తున్నదని పేర్కొన్నారు. రిజిస్టర్ కూడా సరిగా రాయలేని వ్యక్తికి బాధ్యతలు అప్పగించడం సొసైటీ భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని విమర్శించారు.

### ఎరువుల విక్రయాల్లో కూడా అవకతవకలు

ఎరువుల రేట్లు నిర్ణయించిన దానికంటే ఎక్కువ ధరకు విక్రయాలు జరుగుతున్నాయని, కొత్త సీఈఓ ధాన్యం కొనుగోలు సమయానికల్లా లక్షల రూపాయల లాభం కూడగట్టాలనే ఉద్దేశంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

### డైరెక్టర్ల మీటింగులు పెట్టడంలేదని ఆరోపణ

డైరెక్టర్లతో క్రమం తప్పకుండా సమావేశాలు జరగకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా అడిగితే కుంటి సాకులు చెబుతున్నారు. ఇలాగే నిర్లక్ష్యం కొనసాగితే సొసైటీ మళ్లీ కుప్పకూలిపోతుంది అని హెచ్చరించారు.

### రాజకీయ ఒత్తిళ్లపై ఆవేదన

అవకతవకలపై మాట్లాడటానికి కొందరు డైరెక్టర్లు రాజకీయ ఒత్తిళ్లకు గురవుతున్నారని తెలిపారు. సంఘానికి మేలు చేయాల్సిన ప్రజాప్రతినిధులు అవినీతికి మద్దతు ఇవ్వడం తగదు అని వ్యాఖ్యానించారు.

### సీబీఐ విచారణకు సిద్ధం

పార్ధసారథి మాట్లాడుతూ 24వ తేదీ రిపోర్ట్ లో నిజాలు వక్రీకరించబడితే, నేను సీబీఐ, ఇంటెలిజెన్స్ విభాగాలకు ఫిర్యాదు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తాను అని హెచ్చరించారు. సొసైటీ పతనం కాకుండా నిలబడాలంటే పారదర్శకత, రాజకీయ రహిత పరిపాలన అవసరం. రైతుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా చర్యలు తీసుకోవాలి అని పార్ధసారథి తెలిపారు.

### మహా పత్రికపై ప్రశంస

మహా పత్రికలో సోమవారం వెలువడిన అవినీతి కథనానికి విశేష స్పందన లభించింది. మహా పత్రిక ప్రజలకు జరిగే అన్యాయాలను వెలికి తీసి, ఖండించే పత్రికగా ఉందని డైరెక్టర్ బత్తిన పార్ధసారథి అభివర్ణించారు. సమాజంలో జరిగే అవినీతిని నిర్మొహమాటంగా, నిష్పక్షపాతంగా ప్రజల ముందుంచే పత్రిక మహా. నేను ఏడాది రోజులుగా గమనిస్తున్నానుశౌ% ప్రతి కథనం పాఠకుల మనసును తాకేలా రాయబడుతోంది. ఇలాంటి నిజాయితీతో కూడిన పత్రికా ధోరణి కొనసాగాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు.

FOLLOW: @ANNTELUGU
11-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కారేపల్లి అటవీ రేంజ్‌లో భారీ అక్రమాలు

- అడవులను మింగేశారు...ఇక ఊళ్ళల్లో ఉండే చెట్ల మీద పడ్డారు
- ఏజెన్సీ కలప కు కారేపల్లి నుంచి అక్రమ పర్మిట్లు
- చీమలపాడు అడవుల్లో విద్యుత్ ఉచ్చులతో అడవి జంతువుల వేట
- కాపాడాల్సిన ఫారెస్ట్ సిబ్బందే అక్రమాలకు సహకరిస్తున్నారు





**కారేపల్లి, మహా:** కారేపల్లి అటవీ రేంజ్ పరిధిలో భారీగా అక్రమాలు చోటు చేసు కుంటున్నాయి. రేంజ్ పరిధిలోని అడవులన్నీ ఆనాటి ఫారెస్ట్ సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యం తోనే అంతరించి పోతే..ఇప్పుడు చేస్తున్న అధికారులు సిబ్బంది ఊళ్ళల్లో ఉండే పచ్చని చెట్లను నరకడానికి సహకరిస్తున్నారు. కారేపల్లి మండలంలో మండల కేంద్రం మినహా మిగతా అన్ని గ్రామాలు ఏజెన్సీ గ్రామాలే. ఏజెన్సీలో ఏ చెట్టు కొట్టే అవకాశం లేదు కలపను తరలించడానికి అనుమతి ఇచ్చే అధికారం ఫారెస్ట్ అధికారులకు లేదు. కానీ కారేపల్లి మండలంలోని ఏజెన్సీ గ్రామాల నుంచి గత రొండేళ్లలో వందలాది ట్రిప్పుల కలప సా మిల్లులకు తరలి పోయింది. కొన్ని అక్రమంగా తరలి పోతే కొన్నింటికి అధికారికంగానే ఫారెస్ట్ అధికారులు పర్మిట్లు ఇచ్చారు. నాన్ ఏజెన్సీ గ్రామమైన కారేపల్లి పేరుతో అనేక అక్రమ పర్మిట్లు జారీ చేశారు. కారేపల్లి పరిధిలో వేప, తుమ్మ, చింత , ఇతర జాతుల చెట్లు కోతుల బెడద తో పదేళ్ల క్రితమే కొట్టేశారు. అప్పటి అధికారులు అడవులను మింగేస్తే ఇప్పటి అధికారులు ఊళ్ళల్లో ఉండే పచ్చని చెట్లను కూడా కాపాడలేక పోతున్నారనే ఆరోపణలు న్నాయి.

### అక్రమ దందా...

కారేపల్లి అటవీ రేంజ్ లో కొందరి దళారులతో కుమ్మక్కయి కొందరు ఫారెస్ట్ అధికారులు సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. రావోజీ తండాకు చెందిన ఓ వ్యక్తి ఇక్కడి కొందరి కార్పెంటర్ లతో అక్రమ కలప వ్యాపారం చేస్తూ ఇటీవల ఆటోలో టేకు కలపతో పట్టుబడ్డాడు. వీళ్ళంతా నెల వారీ మామూళ్లు ఫారెస్ట్ వారితో మాట్లాడుకుని అక్రమ కలప వ్యాపారం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### చెట్లను ఎలా నరికించారు...

కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి మూడు కిలో మీటర్ల దూరంలో ఓ రైతు 20 ఏళ్ళు పెంచిన 250 టేకు చెట్లు ఎటువంటి అనమతుల్లేకుండా తరలి పోయాయి. ఈ టేకు చెట్లను అక్రమంగా తరలించడంలో ఓ ఫారెస్ట్ ఉద్యోగి భర్త కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలున్నాయి. పది లక్షల విలువైన టేకు కలప అక్రమంగా తరలిపోయిన విషయం జిల్లా అధికారులకు తెలిసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే ఇలాంటివారిని ఉన్నతాధికారులు కూడా ఏ స్థాయిలో ప్రోత్సహిస్తున్నారో ఈ టేకు చెట్ల వ్యవహారం చూస్తే అర్థమవుతుంది. ఇది ఎక్కడో జరిగిన ఘటన కాదు ఫారెస్ట్ కార్యాలయానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఈ అక్రమం జరిగితే దానిపై విచారణ కూడా లేదంటే ఫారెస్ట్ అధికారుల తీరు విమర్శలకు తావిస్తోంది.

## చీమలపాడు అడవుల్లో అడవి పందుల వేట...

కారేపల్లి మండలంలోని చీమలపాడు, వాటి మీద గుంపు, రేలకాయలపల్లి అటవీ ప్రాంతాల్లో విద్యుత్ తీగలతో అడవి జంతువులను వేటాడటం గత కొన్నేళ్లుగా సాగుతోంది. ఈ ప్రాంతంలో అడవి పందుల వేటని వృత్తిగా మలుచుకొని రెండు మూడు ముఠాలు పనిచేస్తున్నాయంటే ఇక్కడ వేట ఏ స్థాయిలో ఉందో తెలుస్తోంది. ఏడాది క్రితం ఈ ప్రాంతంలో అడవి పందుల కోసం వేసిన ఉచ్చులో ఓ వ్యక్తి చనిపోయిన సంఘటన కూడా జరిగింది. ఈ తతంగం అంతా జిల్లా ఆఫీసుల్లో ఏసీ గదుల్లో కూర్చునే ఉన్నతాధికారులకు తెలియక పోవడం విచారకరం. కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ లో కొందరి ఫారెస్ట్ సిబ్బంది అధికారుల కను సన్నల్లోనే అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ భూములను అటవీ సంపదను, పల్లెల్లోని పర్యావరణాన్ని కాపాడాల్సిన అధికారులే అక్రమార్కులకు అండగా ఉంటూ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారనే ఆరోపణలకు ఫారెస్ట్ ఉన్నతాధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఓవైపు ప్రభుత్వం వన సంరక్షణ కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతునా క్షేత్రస్థాయిలో నిజాయితీగా విధులు నిర్వర్తించాల్సిన వారు అక్రమార్గంలో పనిచేయడం వల్ల ప్రభుత్వ లక్ష్యం కూడా తూట్లు పడుతుందని ఈ ప్రాంత ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో జరుగుతున్న అక్రమాలపై ఉన్నతాధికారులు ఇప్పటికైనా విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అక్రమాలను గమనిస్తున్న వారంతా కోరుతున్నారు

## తెలంగాణ ఉద్యమంలో ప్రజా కవి అందెశ్రీ పాత్ర మరువలేనిది



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ప్రజా కవి అందెశ్రీ అకాల మరణం తెలంగాణ ప్రజా సాహిత్య లోకానికి తీరని లోటని అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. బస్టాండ్ వద్దగల సంఘం కార్యాలయంలో అభ్యుదయ కళాసేవ సమితి ఆధ్వర్యంలో సోమవారం అకాల మరణం చెందిన దివంగత ప్రజాకవి డాక్టర్ అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ అందెశ్రీ ఎటువంటి విద్యాభ్యాసం లేకుండా పశువుల కాపరిగా గొర్రెల కాపరిగా ఉంటూ అతి పేదరికాన్ని అనుభవించి తెలంగాణ పల్లె ప్రజల కష్టాలను సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమ అరాచకాలను తన హృద్యమైన పాటల ద్వారా గొంతెత్తి నినదించి సామాజిక చైతన్యానికి ఒక నిబద్ధత కలిగిన పోరాటయోధుడిగా ముద్ర వేసుకున్నారని అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రధాన పాత్రను పోషించి జయ జయహే తెలంగాణ లాంటి పాటలతో ఉద్యమాన్ని పరుగులెత్తించి మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు, పల్లె నీకు వందనమమ్మా లాంటి పాటలు పాడి ప్రజల హృదయాలను కదిలించాడని కొనియాడారు.

## రోడ్లపై లారీలు నిలిపితే కఠిన చర్యలు తప్పవు..



మణుగూరు, మహా : మణుగూరు సిఎస్పీ పరిధిలో బొగ్గు లారీలు రోడ్లపై నిలిపివేస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ నాగబాబు హెచ్చరించారు. సోమవారం మణుగూరు లారీ యజమానులు, డ్రైవర్లు, అసోసియేషన్ ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఇటీవల మణుగూరు–ఏటునాగారం ప్రధాన రహదారిపై సిఎస్పీ కాటా నుంచి పినపాక మండలం క్రాస్ రోడ్డు వరకు వందల సంఖ్యలో లారీలు రహదారులపై నిలిపివేస్తున్న అంశంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. నిత్యం ప్రమాదాలు చోటుచేసుకోవడంతో సామాజిక మాధ్యమాల్లో ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో సిఐ నాగబాబు మాట్లాడుతూ.. ప్రధాన రహదారులపై టిప్పర్లు, 14 టైర్లు, 12 టైర్ల లారీలు నిలిపివేయడం పూర్తిగా నిబంధనలకు వ్యతిరేకమని. ఇలాంటి చర్యలు రవాణాకు, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయన్నారు. ఇకపై ఎవరు ఈ నియమాలను ఉల్లంఘించినా వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## అన్యాయంపై ఆగ్రహం

### ప్రజలపక్షాన మహా పత్రిక గళం - అభినందనల వెల్లువ



మహా పత్రికలో సోమవారం వెలువడిన అవినీతి కథనానికి విశేష స్పందన లభించింది. ప్రజలకు జరిగే అన్యాయాలను వెలికితీసి, ఖండించే ధైర్యవంతమైన పత్రికగా మహా పత్రిక కొనసాగుతోందని డైరెక్టర్ బత్తిన పార్థసారథి అభిప్రాయం వ్యక్తం చేశారు. సమాజంలో జరుగుతున్న అవినీతి, మోసాలను నిర్మొహమాటంగా, నిష్పక్షపాతంగా ప్రజల ముందుంచే పత్రిక మహా. నేను ఏడాది రోజులుగా గమనిస్తున్నాను. ప్రతి కథనం పాఠకుల మనసును తాకేలా, ప్రజల సమస్యలకు అద్దం పట్టేలా రాయబడుతోంది. ఇలాంటి నిజాయితీతో కూడిన పత్రికారచన కొనసాగాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు, సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, మోసాలపై మహా పత్రిక నిరంతరం దృష్టి సారిస్తోందని, ప్రజల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేలా పోరాడుతోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజల న్యాయ హక్కుల కోసం నిలబడి పోరాడే ధైర్యవంతమైన స్వరంగా మహా పత్రికను పలువురు ప్రశంసించారు.

## జోనల్ క్రీడల్లో ప్రతిభ చూపిన గురుకుల విద్యార్థులు



**కారేపల్లి, మహా:** కారేపల్లి శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న సాంఘీగ సంక్షేమ గురుకుల విద్యార్థులు జోనల్ స్థాయిలో క్రీడల్లో ప్రతిభ చాటారు. కారేపల్లిలో నిర్వహిస్తున్న జోనల్ క్రీడలు ,సోమవారం ముగిశాయి. ఈక్రీడల్లో గురుకుల విద్యార్థులు 30 మెడల్ సాధించి సత్తాచాటినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కందాల లిల్లీ తెలిపారు. 30 మెడల్స్‌లో గోల్డ్-11, సిల్వర్-14, బ్రాంజ్ మెడల్స్-5 తమ విద్యార్థులు సాధించనట్లు తెలిపారు. అండర్-17,19 విభాగాలలో అథెలిటిక్ ఓవరాల్ చాంపియన్ అండర్-19లో అథెలిటిక్ వ్యక్తిగత చాంపీయన్, అండర్-17 హ్యాండ్ బాల్ పోటీలో ప్రధమ, అండర్-14 విభాగం చెస్ పోటీలో ద్వితీయ బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**కారేపల్లి, మహా:** తుఫాన్‌తో పంట పోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై.ప్రకాశ్ డిమాండ్ చేశారు. కారేపల్లి మండలం పేరుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుఫాన్‌తో పత్తి, మొక్కజన్న, వరికి తీరని నష్టం కల్గించిందన్నారు. పత్తి పంట పూర్తిగా తుడిచిపెట్టుకపోయిందన్నారు. పంటలకు పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితిలో రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. కొద్ది పంట దిగుబడి తడిపోయి రంగు మారిందన్నారు. దెబ్బతిన్న పంట కొనుగోలుకు కొర్రిలు పెడుతున్నారని దీంతో రైతు అందోళన చెందుతున్నారన్నారు. ఈపరిస్థితిలో ప్రభుత్వం వెంటనే సర్వే చేసి రైతులకు పరిహారం అందించాలని కోరారు. పంటలకు భీమా సౌకర్యం కల్పించి ప్రకృతి వైపరీత్యాల నుండి కాపాడాలన్నారు. రైతాంగ సమస్యలపై ఈనెల 13న ఖమ్మం కలెక్టరెట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు అలెం గురవయ్య, చంద్రయ్య, సుగుణ, వై.జానకి, సత్యనారాయణ, చంద్రక్క, గురువమ్మ, కోరం గురవయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ మృతికి నివాళులు



**నేలకొండపల్లి, మహా:** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతి పట్ల పలువురు నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ ను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడారు... రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషి చిరస్థాయి గా నిలిచి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సంతాప సభ ను నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మెహినుద్దీన్, సూరిబాబు. క్రాంతి, వెంకటేశ్వర్లు, ప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హమాలి సంఘ నాయకుడు జగ్గాని రాజు మృతి



కారేపల్లి, మహా : కారేపల్లి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు స్టేషన్ బజార్ హమాలీ జగ్గాని రాజు(56) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. సీఐటీయు సభ్యుడిగా చురుగా ఉండి రాజు మృతి పట్ల సీఐటీయు నాయకులు సంతాపం తెలిపారు. మృతదేహాన్ని సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, హమాలీ వర్కర్ యూనియన్(సీఐటీయు) గౌరవ అధ్యక్షులు ముక్కా సీతారాములు, అధ్యక్షులు ఆరెల్లిశ్రీరాములు సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 32 సంవత్సరాలుగా పనిచేసినా ఎలాంటి ఆధారం లేక పోవటం, రోగానికి సరైన వైద్యం అందని పరిస్థితి ఉందన్నారు. హమాలీలకు సమగ్ర చట్టం లేకపోవడం వలన జీవితాలకు భరోసా కల్పించలేని దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీ కూలిపై ఆధారపడిన బాధతుని కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆధారం లేకుండా పోయిందన్నారు. హమాలి జగ్గాని రాజు మృతదేహానికి నివాళ్లు అర్పించిన వారిలో కారేపల్లి వ్యాపార వర్గాలు, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కేతమల్ల సారయ్య, ఆరెల్లి రమేష్, తిరుపతయ్య, సంపత్, కేతమల్ల సైదులు, లాలయ్య, సీతారాములు నివాళ్లు అర్పించారు.

# ఢిల్లీ పేలుళ్ళు.. ఖమ్మంలో వణుకు

**ఖమ్మం బ్యూరో, మహా:** గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) ఇటీవల పట్టుకున్న ముగ్గురు ఉగ్రవాద అనుమానితుల కేసు దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ కుట్రలో ప్రధాన నిందితుడైన వైద్యుడు ఖమ్మం జిల్లా నేపథ్యం కలవాడని తేలడంతో తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఖమ్మం ప్రజల్లో ఆందోళన మొదలైంది. 'రైసిన్' అనే అత్యంత ప్రమాదకరమైన విషం తయారు చేయాలని చూడడం, విదేశీ ఉగ్రసంస్థలతో సంబంధాలు పెట్టుకోవడం, సోషల్ మీడియా ద్వారా రాడికలైజ్ కావడం ఇవన్నీ కలిపి, మన భద్రతా వ్యవస్థకు కొత్త సవాళ్లను విసురుతున్నాయి. గుజరాత్ ఏటీఎస్ అధికారులు అహ్మదాబాద్‌లో చేసిన మెరుపు దాడిలో డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయీద్ అనే వైద్యుడిని అరెస్ట్ చేశారు. ఇతడు మొదట ఖమ్మం జిల్లాకు చెందినవాడు, ఆ తర్వాత హైదరాబాదులోని టోలిచౌకిలో స్థిరపడ్డాడు. అక్కడే యునాని వైద్యం పూర్తిచేశాడు. అయితే, చదువు తర్వాత ఇతడి మార్గం మారింది. ఉగ్రవాద సంస్థ ఐసిస్ అనుబంధ సంస్థ 'ఐఎస్ఐకేపీ' ప్రభావంలోకి వెళ్లాడని పోలీసులు వెల్లడించారు. సయీద్‌తో పాటు ఆజాద్ సులేమాన్ షేక్ (లక్నో), మహ్మద్ సుహైల్ (ఢిల్లీ) అనే మరో ఇద్దరిని కూడా పట్టుకున్నారు. వీరంతా కలిసి లక్నో, ఢిల్లీ, అహ్మదాబాద్ నగరాల్లో బాంబు దాడులకు ప్లాన్ చేసి, పలు కీలక ప్రదేశాలను రెక్కీ కూడా చేశారని ఏటీఎస్ పేర్కొంది.

### 'రైసిన్' విషం వెనుక అసలు కుట్ర

రైసిన్ గురించి తెలిస్తే గుండె జారిపోవడం ఖాయం. ఇది ఆముదం గింజలలో సహజంగా ఉండే అత్యంత ప్రమాదకరమైన విషపదార్థం. దీనిలో కొన్ని మిల్లీగ్రాములు శరీరంలోకి వెళ్తే, సెకన్లలో మనిషి చనిపోతాడు. రైసిన్ ఒక బయోలాజికల్ వెపన్ (జీవ ఆయుధం) కింద లెక్క. దీని వాడకాన్ని ప్రపంచవ్యాప్తంగా నిషేధించారు. ఇలాంటి విషాన్ని తయారు చేయడానికి ప్రత్యేక ప్రభుత్వ అనుమతి కావాలి. కానీ సయీద్ ఆముదం నూనెను ఉపయోగించి, ఉగ్రదాడి కోసం దాన్ని రహస్యంగా తయారు చేస్తున్నాడనేది ప్రధాన ఆరోపణగా ఏటీఎస్ చెబుతోంది.

### ఖమ్మం నుంచి టోలిచౌకి... అక్కడి నుంచి ఉగ్ర మార్గం

డాక్టర్ సయీద్ ప్రయాణం... ఉగ్రవాదం మన దగ్గరకే ఎలా వచ్చిందో చెబుతుంది. సయీద్ ఖమ్మంలో పుట్టి, అక్కడే చదువు పూర్తిచేశాడు. ఆ తర్వాత హైదరాబాదు వచ్చి యునాని వైద్యుడిగా ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. టోలిచౌకిలో హెూటల్, షవర్మా సెంటర్ కూడా నడిపేవాడు. కానీ ఇతడికి ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక అకౌంట్ ఉంది. అదే మార్గం ద్వారా ఐసిస్ సంస్థకు చెందిన హ్యాండ్లర్ 'అబూ ఖదీజా' ఇతడిని సంప్రదించాడు. ఆ హ్యాండ్లర్ మాటలతో ప్రేరేపితుడై, ఇతడు ఉత్తర ప్రదేశ్ ప్రాంతాల్లో కొత్త ఉగ్రవాద గ్రూప్‌ను ఏర్పాటు చేశాడు. ఇలా ఒక చిన్న పట్టణంలో మొదలైన ప్రయాణం, దేశ భద్రతకు ముప్పుగా మారింది.

## ఖమ్మంలో పోలీసుల అణువణుగు పరిశీలన

డాక్టర్ సయీద్ అరెస్టు తర్వాత ఖమ్మం పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. పోలీసు వర్గాల ప్రకారం, సయీద్ కుటుంబం, అతడి పాత స్నేహితులు కొందరు ఇంకా ఖమ్మంలోనే ఉన్నారు. ప్రస్తుతం పోలీసులు ఆ పరిచయాలను చాలా సవివరంగా పరిశోధిస్తున్నారు. ఈ పరిశోధనలో భాగంగా, పోలీసులు ముఖ్యంగా ముస్లింలు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో, కొత్తగా వచ్చి స్థిరపడిన వారి వివరాలు, అద్దెకు ఉంటున్నవారి గుర్తింపు పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భద్రతలో ఎలాంటి లోపం రాకుండా జాగ్రత్త పడుతున్నారు.

# ఓటమి గెలుపుకు నాంది





**పినపాక,మహా:** ప్రతి ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చు కుంటే ఓటమి గెలుపు కు నాంది అవుతుంది అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,ఐటీపీఏ పీఓ రాహుల్ అన్నారు.మండల పరిధిలోని ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా జరిగిన అండర్-17 రాష్ట్రస్థాయి బాలబాలికల కబడ్డీ పోటీల చివరి రోజు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించి విజేతలైన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. బాలికలు విభాగంలో ఖమ్మం జట్టు, బాలుర విభాగాల్లో హైదరాబాద్ జట్లు విజేతలుగా నిలిచాయి. చివరి రోజున ఫైనల్స్ పోటీలు హెూరాహెూరీగా సాగాయి. బాలికల విభాగంలో నల్గొండ, ఖమ్మం జిల్లాల క్రీడాకారులు పోటీపడ్డారు. చివరకు ఖమ్మం జిల్లా విన్నర్‌గా, నల్లగొండ జిల్లా క్రీడాకారులు రన్నర్‌గా నిలిచారు. బాలుర విభాగంలో ఖమ్మం, హైదరాబాద్ జిల్లాలు తలపడ్డాయి. హైదరాబాద్ జిల్లా విన్నర్‌గా, ఖమ్మం రన్నర్‌గా నిలిచాయి.తొలుత డీఎఫ్ఓ కోటేశ్వరరావు , ఐఆర్ఎస్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని చివరి రోజు కబడ్డీ పోటీలను ప్రారంభించారు.

